విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శుక్రవారం 12, ఏప్రిల్ 2024 4పేజీలు

ఓటు వేయడానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

- 12 రకాల్లో ఏదో ఒకటి చూపాల్సిందే

విశాలాంధ్ర - కొండాపురం :: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటరు తప్పనిసరిగా గుర్తింపు కార్డు చూపాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులను చూపించడానికి అవకాశం కల్పించింది. ఆ 12 రకాల గుర్తింపు కార్డులు ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు ఫోటో గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, కార్మిక శాఖ జారీచేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఫోటో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎమ్మెల్యే, ఎంపీ ఎమ్మెల్సీలకు జారీ చేసే గుర్తింపు కార్డు, పాస్ పోర్ట్ , ఫోటో కలిగిన బ్యాంకు పాసు పుస్తకం లేదా తపాలా శాఖ ఖాతా, ఫోటో కలిగిన పింఛను మంజూరు పత్రము ఉన్నాయి. ఓటర్లు ఓటు వేసే సమయంలో పై వాటిలో ఏదో ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకువెళ్లాలను ఎన్నికల సంఘం సూచిస్తోంది.

సమ సమాజ స్థాపనకు కృషి చేసిన

మహోన్నతుడు జ్యోతిరావు పూలే: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సమసమాజస్థాపనకుకృషిచేసినమహాత్మాజ్యోతిరావు పూలే వంటి మహనీయుల అడుగు జాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా గురువారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, కమిషనర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, పలువురు జిల్లా స్థాయి అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు కారణభూతులైన మహాత్మా జ్యోతి బా పూలే లాంటి మహనీయుల సేవలను గుర్తించుకొని వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతగా చెప్పారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, ఆనాడు సమాజంలో అనేక రుగ్మతలు, దురాచారాలు నెలకొన్న పరిస్థితులలో వాటిని రూపుమాపేందుకు మహాత్మా జ్యోతిబా ఫూలే, డా. బి.ఆర్. అంబేడ్కర్ వంటి మహనీయుల కృషివలన సమసమాజ స్థాపన జరిగి నేడు సమాజంలో మార్పు రావడం జరిగిందన్నారు. విద్యతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. మహిళా అభ్యున్నతికి, బాలికా విద్యా వ్యాప్తికి వారు చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సమసమాజస్థాపనకోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసంకృషి చేసిన పూలేని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సౌజన్య, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, అడిషనల్ కమిషనర్లు శర్మద,ప్రసాద్ రావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవానికి ఆద్యుడు పూలే

సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: బడుగు బలహీన వర్గాల విద్య ప్రధాత సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు ఫులే 197 వ జయంతి సందర్భంగా కావలి అర్టీసి వద్ద సిపిఐ ఆద్వర్యంలో గురువారు ఫులే విగ్రహానికి ఫుల మాలవేసి సిపిఐ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలన మహిళోద్ధరణకు సమాన హక్కులు పొందటానికి సత్యసమాజ్ ఏర్పాటు చేశారన్నారు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు విద్య లేక పోవడమేనిని పూలే గుర్తించి సావిత్రి బాయికి విద్యావంతురాలుగా తీర్దిదిద్ది ఫుణేలోని తొలిసారిగా బాలికల పాఠశాలను నెలకొల్పారు. జ్యోతిబా దంపతులు వితంతు వివాహాలను ప్రోత్సాహించి దేవదాసీ సతీసహగమన దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారన్నారు. బ్రహ్మణ వితంతువులకు గుండు గీయవద్దని క్షురకులను చైతన్య పరిచారు స్త్రీ పురుషుల మద్య లింగ వివక్ష గర్బస్రావ వ్యతిరేఖ కేంద్రాన్ని స్థాపించి వితంతువుల గర్బిణ్తిలకు అండగా నిలిచారు. జ్యోతిబా పూలే సంపాదనంతా విద్యాలయాలకు సేవా సంస్థలకు సామాజిక కార్యక్రమానుకు ఖర్చు పెట్టారు. తన జీవితాంతం అసమానతలు లేని సమాజ స్థాపన కోసం పరితపించిన పూలే ఆర్దిక ఇబ్బందులు ఎదుర్కొంటు ధీర్ఘకాల అనారోగ్యంతో కన్నుముశారు పూలే అదర్శంగా తీసుకొని అయన అశయ సాదనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమనికి ఏపి వ్యవసాయ కార్మికసంఘం జిల్లా దమ్ము దర్గాబాబు, ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు సామాజిక ఉద్యమ నేత లోక్ సత్తానాయకులు మాల కొండరెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత,పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికలను ఎటువంటి లోటు పాట్లు లేకుండా పారదర్శకంగా స్వేచ్ఛగా, నిర్భయంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్, ఎస్సీ కె ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి సిఇవో ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూఈనెల18 నుంచి నామినేషన ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధమైనట్లు చెప్పారు. మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, ఫ్లయ్యింగ్ స్క్వాడ్‌లు, విఎస్‌టిలు, ఎస్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం నిబంధనలు పక్కాగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 18 తరువాత పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని పైస్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు.నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు బాగుందని అన్నారు. కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన సిఈవో పలు విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సి విజిల్ ఫిర్యాదులు, సోషల్ మీడియా ఫిర్యాదులను ఎలా పరిష్కారం చేస్తున్నారు? కోడ్ ఉల్లంఘన పై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారు? సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారా మొదలైన విషయాలను అడిగి తెలుసుకొని ఎలా పరిష్కరిస్తున్నారు అని ఆరా తీశారు. ఎస్ఎంఎస్‌లు, వాట్సప్, సి విజిల్, 1950 కాల్‌సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకుని పరిష్కరించడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ప్రతిరోజూ వస్తున్న ఫిర్యాదులపై సంబంధిత రిటర్నింగ్ అధికారులకు తెలియజేయడం, పరిష్కరించడం బాగుందన్నారు. నగదు, మద్యం, ఇతర సామగ్రి అక్రమ తరలింపులపై నిఘా పెట్టాలన్నారు. సీజర్ల సంఖ్య పెంచాలన్నారు. ఏ చిన్న సందేహం వున్నా నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల అధికారులు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సిఇవో సూచించారు. అలాగే ఓటు హక్కు ఆవశ్యకత, వినియోగం తెలుపుతూ ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన మస్కట్‌ను సిఈవో ముఖేష్‌కుమార్ మీనా ఆవిష్కరించారు. ఓటుహక్కును వినియోగిద్దాం...ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం, మే 13న ఓటు హక్కు వినియోగించుకుందా వంటి నినాదాలతో రూపొందించిన మస్కట్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు, కోవూరు, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేదు మాధవన్. మలోల, ఎఎస్పీ సౌజన్య,నోడల్ అధికారులు శర్మద, ప్రసాదరావు, సదారావు, బాపిరెడ్డి, సాలెంరాజు, చందర్, అనిత, పద్మాదేవి, పివిజె రామారావు, సురేష్‌కుమార్, శ్రీనివాసులు, వెంకట్రావు, పద్మావతితదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి కృషి చేసింది టిడిపినే

విశాలాంధ్ర-ముత్తుకూరు: తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీల అభివృద్ధికి సంక్షేమానికి ఎంత కృషి చేసిందని టిడిపి సర్వే పల్లి సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలి పారు. గురువారం కృష్ణపట్నం గ్రామం లో ఆయుర్వేద వైద్యులు మునిగి ఆనందయ్య తోటలో జయ హొ బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని బీసీలకు 34 శాతం ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులకు వచ్చిన వైసిపి దానిని 24 శాతాన్ని తగ్గించిందన్నారు. అలాగే బీసీ సంక్షేమానికి నిధులు కేటాయించి దానిద్వారా వారి రుణాలు కూడా ఇచ్చి వారిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తొలుత ఆయుర్వేద వైద్యులు బోనిగి ఆనందయ్య మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో తాను తమ వంశపారంపర్యంగా వచ్చిన వైద్యంతో ముందును తయారుచేసి ప్రజల పంపిణీ చేయడం జరుగుతున్నరు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నాడు అడ్డుకున్నారన్నారు. రాష్ట్రంలోని సుమారు 400 మంది వంశపారంపర వైద్యులు తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికల్లో మొదటి ఇస్తున్నారని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు ఏ కొల్లు కోదండ రామయ్య, రాగల శివకృష్ణ, పల్లికొండ సీనయ్య, అక్కయ్య ఏడుకొండలు, ఎల్లం గారి చిన్న రమణయ్య, బిజెపి నాయకులు కాకుటూరు రవికుమార్ రెడ్డి, ఈపూరు శివ, ఈశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, జనసేన నాయకులు గణపతి పాల్గొన్నారు.

లోపలి పేజీలలో....

చంద్రబాబును రాష్ట్ర ప్రజలు నమ్మరు .....3లో

అరాచకాలు, దోపిడీలకు అడ్డు లేకుండా పోతుంది ......4లో

దివి శివరాం నిరసన గళం

విశాలాంధ్ర - ఉలవపాడు : కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తీరు పై మాజీ శాసనసభ్యుడు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం తిరుగుబాటు గళం విప్పారు. గత కొంత కాలం గా పార్టీ కార్యక్రమాలకు ఇంటూరి నాగేశ్వరరావు వర్గానికి దూరం గా ఉన్న దివి శివరాం రానున్న ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు కిసహకరించబోనని స్పష్టం చేశారు. అభ్యర్థిని మార్పి తీరాల్సిందే అని అభిప్రాయం వ్యక్తం చేశారు.మండల కేంద్రమైన ఉలవపాడు లోని ఇంటూరి రాజేష్ కార్యాలయంలో ఆయన కొంతమంది పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ఎంతో కాలం గా కందుకూరు నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసిన తనను విస్మరించి తన కుటుంబం పై వ్యక్తిగత దూషణలు చేసిన ఇంటూరి నాగేశ్వరరావు కు వ్యతిరేకంగా మండలంలోని సీనియర్ నాయకులను కలిసి అభ్యర్థిని మార్చక పోతే తీసుకోవాలిసిన నిర్ణయం పై చర్చించారు. ఇప్పటికే ఈ విషయం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకొని పోయామని స్పష్టం చేశారు. అక్కడ కు వచ్చిన నాయకులు కూడా నాగేశ్వరరావు కు సహకరించేది లేదని ఆయన తీరు పై గుర్రుగా ఉన్నారు. పార్టీ ఆయనను అభ్యర్థి గా ప్రకటించిన నాటికి ఇప్పటికి ఆయన తీరులో చాలా మార్పులు వచ్చాయని చాలా అవమాన కరంగా మాట్లాడుతూ చెప్పుడు మాటలను వింటూ కార్యకర్తలు ను విస్మరిస్తున్నారని ఇప్పుడే అలా ఉంటే గెలిస్తే అతని ఆగడాలు మితిమీరి పోతాయని తాము అంతా కొన్ని దశాబ్దాల గా శివరాం వెంట నడిచాము కానీ ఎప్పుడూ ఇలాంటి అవమానాలు ఎదురుకోలేదని కనిషం ఫోన్ లోకూడా స్పందించడం లేదని వాపోయారు. తాము అంతా శివరాం వెంట నడుస్తాము అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజేష్ వర్గీయులు మరియు నాగేశ్వరరావు తీరు పై పార్టీ కి దూరంగా ఉన్న పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం 8వ వార్డు కోటారెడ్డి నగర్ లో గల సచివాలయం వద్ద నుంచి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారుకోటారెడ్డి నగర్ లోని ప్రజలు ఈసారి మా ఓటు సైకిల్ గుర్తుకే అంటూ మద్దతు తెలిపి స్థానికులు సౌజన్య వెంట ప్రచారంలో పాల్గొన్నారు..ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఇంటూరి నాగేశ్వరరావు చేసిన సహాయాలు కచ్చితంగా ప్రజలకు గుర్తు ఉంటాయని, ఆయనకే ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాయని స్థానిక ప్రజలు సౌజన్య కి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో ఎన్ని దారుణాలు చేశాడో, ఎంత దోచుకున్నాడో ఒకసారి గుర్తు చేసుకోవాలని సౌజన్య సూచించారు.. అభివృద్ధి చేయలేని బట్టన్న ముఖ్యమంత్రి కావాలో ముందు చూపుతో రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే చంద్రన్న పాల కావాలో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు.. స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన మీ అందరి వాడైన ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యేగా, మనసున్న పెద్దాయన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎంపీగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సౌజన్య ఓటర్లను అభ్యర్థించారు.. ఈ కార్యక్ర మంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షులు రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీనివాసులు మరియు వార్డు మహిళలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

రమణయ్య మృతదేహానికి నివాళి

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని పుల్లాయ పల్లి గ్రామానికి చెందిన లేఖలాగుంట్ల రమణయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి రమణయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు మృతుడి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు మండల నాయకులు ఆర్థికంగా ఆదుకుంటామని మృతుడి కుటుంబానికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి గ్రామ సర్పంచ్ కల్లూరి శ్యామల కృష్ణారెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు

పంచాయతీలో పారి శుద్ధ్యం పనులు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని వార్డు సభ్యులు తమ,తమ వార్డుల్లో పారిశుధ్యం పనులను పంచాయతీ కార్మికులచె దగ్గరుండి నిర్వహి స్తున్నారు. ఎస్ టి,ఎస్ సి,బిసి,మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు అయిన సయ్యద్ఆరిఫా తమ వార్డుల్లో పారి శుధ్యం పనులే కాకుండా వార్డులో వీధి దీపాలు, డ్రైనేజ్ పారిశుధ్యం పనులను దగ్గరుండి పంచాయతీ కార్మికులుచె చెయించడం,వార్డు స్థా నికుల సమస్యలను అడిగి వాటిని త్వరతి గతిన,పంచాయతీ సర్పంచ్ కార్యదర్శితో సంప్రదించి పరిష్కరిం చడంతో స్థానికులు ఆరిఫాను అభి నందిస్తుంటారు.

ఆనంను గెలిపించుకుంటాం-సునీతమ్మ

విశాలాంధ్ర-అనంతసాగరం : మండల టిడిపి కన్వీనర్ గా మాజీ మండల అధ్యక్ష పదవి మునగపాటి సుబ్బరాజు సతీమణి సునీతమ్మకే దక్కింది. ఆనం రామనారాయణరెడ్డి ఓ సమావేశంలో మండల కన్వీనర్ పై అధికారిక ప్రకటన చేయడంతో అధ్యక్ష పదవిపై ఉన్న గందరగోళానికి తెలపడినట్లు యింది మునగపాటి సునీత స్వగ్రామమైన కామిరెడ్డిపాడు లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనకు మండల టీడీపీ బాధ్యతలిచ్చిన ఆనం కు కృతజ్ఞతలు తెలుపుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆనం రామనారాయణెంట్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తానని 24గంటలు అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు భరోసానిచ్చారు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలను సమావేశపరిచి టీడీపీ గెలుపుకై సమిష్టి బాధ్యత తీసుకుంటామని టీడీపీ గెలుపే మన ప్రథమ కర్తవ్యమని తెలిపారు.

టిడిపి విజయం తథ్యం-సుబ్బరాజు

మాజీ ఎంపీపీ మునగపాటి సుబ్బరాజు మాట్లాడుతూ మండల నాయకులను కార్యకర్తలను కలుపుకొని ఇంటింటి ప్రచారం చేసి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని అభివృద్ధికి మారుపేరైనా ఆనం రామనారాయణరెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఇది ఇలాఉంటే సుబ్బరాజు కుటుంబానికి కన్వీనర్ పదవి ఇవ్వడంతోటి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మండల టిడిపి కన్వీనర్ గా మహిళకు వరించడం ఇదే తొలిసారి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటరాజు, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బారాయుడు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు పూలే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : 19.వ శతాబ్దంలో క్రియాశీలక ,సామాజిక, ఆలోచనపరులు, సమాజంలో అట్టడుగు వర్గాలైన శ్రామికులు ,రైతులు, మహిళలకు మానవ హక్కులు కల్పించడంలో తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు , సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198.వ జయంతి వేడుకలు ఎస్టియు కందుకూరు జోన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ కార్యాలయం తోబాటు ,కోవూరు రోడ్డు నందు గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జోన్ కన్వీనర్ జి. వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు వై .అశోక్ బాబు ,రాష్ట్ర కౌన్సిలర్ పి. కిష్టయ్య కందుకూరు నాయకులు గల్లా వెంకట్రావు, కరేటి వెంకటేశ్వర్లు ,కరేటి రాంబాబు వలేటివారిపాలెం మండల నాయకులు కెపి జాన్సన్, సిహెచ్ వేణు, పెరుగు శంకరయ్య, టి తిరుపాలు, జి శ్రీహరి చెంచురా మయ్య తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతాం

- కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పిస్తే కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె పంచాయతీలోని గ్రామాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు అంతమొందించడానికి టీడీపీ కి ఓటు వేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో తుమ్మలపెంట రోడ్డు పరిస్థితి చూస్తే అర్థమవుతుందన్నారు. బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ టీడీపీ కల్పిస్తే, వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించారన్నారు. ఎమ్మెల్యే మన ఆస్తులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.4000 ఇవ్వడం జరుగుతుందని, స్కూల్ ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

బాబామందిరంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ రాజా వీధిలోని షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు సాయినామ పారాయణం నిర్వహించారు . డాక్టర్ రాఘవేంద్రరావు సహోదరి డాక్టర్ సరస్వతి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నసంతర్పణం చేశారు. కార్యక్రమంలో సాయి మందిర నిర్వాహకులు డాక్టర్ ఆనంద సాగర్తో పాటు సాయి సేవకులు మహిళా సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

బుర్రాకు వైసీపీ నాయకుల స్వాగతం

విశాలాంధ్ర -లింగసముద్రం: లింగసముద్రంలో కందుకూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు వైసీపీ నాయకులు స్వాగతం పలికారు. గ్రామంలో మట్టే వారి కాంప్లెక్స్ లో బీసీ నాయకులు మట్టే బ్రదర్స్ వేణు గోపాల్, మాల్యాద్రి, నరసింహ వారి కుటుంబ సభ్యులు మధు సూదన్‌తో పాటు, జూపూడి ప్రభాకర్, ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి కాటం అరుణకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం మధు సూదన్ అందరు కలిసి కట్టుగా పని చేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలనీ కోరారు. వీరి వెంట నాయకులు సర్పంచ్ లు పులి రాఘవులు, ఏందోటి మాల్యాద్రి, ఒంటెల శ్రీనివాసులు, నాయకులు బోడి హరీష్, మాలకొండయ్య, పుచ్చకాయలు సురేష్, గుర్రం రామారావు, కోనూరి శివరామయ్య, పూరీమిట్ల శ్రీను, కొమ్మి పోతులూరయ్య ఉన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బుర్రా

విశాలాంధ్ర- గుడ్లూరు: గుడ్లూరు మండలం అమ్మవారి పాలెం పంచాయతీలో జరిగిన ఎన్నికలు ప్రచారం పాల్గొన్న బుర్ర మధుసూదన్ యాదవ్ కుమారుడు లక్ష్మీనారాయణ గ్రామంలో గడప గడపకు తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తన తండ్రి బుర్ర మధుసూదన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. లక్ష్మీనారాయణకు గ్రామంలో అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మేలు జరగాలన్న, ప్రతి పేదవాడు సంతోషం గా ఉండాలన్న , రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ జగనన్న కు సపోర్ట్ గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ యాదవ్, గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్,వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండలం జెడ్పిటిసి సభ్యులు కోర్సుపాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల జెసిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, బిల్లా రమణయ్య, సుధాకర్ రెడ్డి, కోట హనుమాన్ రెడ్డి, అఖిల గుంట ఇజ్రాయిల్, కోట మధు రెడ్డి,గొర్ల రమేష్, కాపులూరి అశోక్ ,గుడ్లూరు మండల సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు లోని ముస్లింలు పవిత్ర రంజాన్ పండుగ ను పురస్కరించుకుని ఉదయం ఈద్గాహ్ చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు వందల సంఖ్యలో వచ్చిన ముస్లిం లు గత ముప్పై రోజులుగా ఉన్న ఉపవాస దీక్షలను విరమించి అల్లా బోధనలు అలకించి పవిత్ర ఖురాన్ పఠించి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు లోని రెండు మసీదు లకు చెందిన అందరూ పాల్గొన్నారు.

చంద్రబాబును రాష్ట్ర ప్రజలు నమ్మరు

-మూడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం -ఎన్నికల ప్రచారంలో కాకాణికి జన నీరాజనం

విశాలాంధ్ర- మనుబోలు : చంద్రబాబును రాష్ట్ర ప్రజలు నమ్మరని కాకాని విమర్శించారు. మనుబోలు మండలంలో మూడు గ్రామాల్లో కాకాని ఎన్నికల ప్రచారం అదుర్స్ అనిపించింది ముందుగా కాగితాలపూరులో సర్పంచ్ ఏడుకొండలు, గుమ్మ రవీంద్ర ఆధ్వర్యంలో అదే విధంగా లక్ష్మీ నరసపురంలో ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యంలో అనంతరం పిడూరులో మాజీ సర్పంచ్ సాయి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి కాకాని ఎన్నికల ప్రచారానికి వస్తున్న నేపథ్యంలో దారి పొడవున జనం నీరాజనం పలికారు. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ 2014లో మూడు పార్టీలు ఏకమై 60,000 ఇచ్చి ఆరు హామీలు కూడా నెరవేర్చలేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు రెండు నాలుకల మనిషిని విమర్శించారు. చంద్రబాబుని రాష్ట్ర ప్రజలు నమ్మరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరల వైసిపి విజయం సాధిస్తుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, పిచ్చయ్య ,రామ ఉప్పలపాటి సుబ్బానాయుడు, జగదీష్ నాయుడు, రమేష్ నాయుడు, జనార్దన్, రామచంద్రయ్య, గుండాల ఆదినారాయణ, వినోద్, సురేంద్ర రెడ్డి , చాన్ భాషా, శేషగిరి పెద్ద వైఎస్ఆర్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాగరంలో ఘనంగా జరుపుకున్న ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

విశాలాంధ్ర-అనంతసాగరం: రంజాన్ పర్వదినాన్ని మండల కేంద్రంలో గురువారం ముస్లింలు ఘనంగా రమదాన్ వేడుకలు జరుపుకున్నారు. సాగరంలోని ఈద్గా మైదానంలో ఈదుల్ ఫితర్ ప్రార్థన కోసం వచ్చేవారితో ఈద్గా ప్రాంగణం సందడిగా మారాయి. మండలంలో అన్ని గ్రామాల్లోని ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంగణంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సామూహిక ప్రార్థనల తరువాత మత పెద్దలు మాట్లాడుతూ ఈ పండుగ క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ విశిష్టత అని, సామరస్యానికి సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అన్నారు. ఈద్గాలో కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా ప్రార్థనలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

మహిళలకు మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: మహిళలకు దశ దిశ నిర్దేశించి విద్యారంగంలో ప్రవేశం కల్పించిన తొలి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. పూలే, సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి యువత మార్గదర్శకంగా తీసుకోవాలని వారి జీవితాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జయప్రకాష్, రాజేంద్ర, కృష్ణమూర్తి, డాక్టర్ సతీష్, జిల్లా కార్యదర్శి గోళ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగునికి సోలార్ ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ బహుకరణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని రూరల్ మండలం కాకుపల్లి దళితవాడకు చెందిన దివ్యాంగుడు దూడల శేషయ్యకు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సోలార్ ఎలక్ట్రికల్ ట్రైసైకిల్‌ను బహుకరించారు. ఈ మేరకు గురువారం రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగుడు దూడల శేషయ్యకు సోలార్ ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్,తిరకాలశేషు గౌడ్, గుంటక వంశీ, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి మూలే విజయభాస్కర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, స్వర్ణ జీవన్ ప్రసాద్, దారా వంశీ, జిమ్ వంశీ పాల్గొన్నారు.

ఘనంగాజ్యోతీ రావు పూలే జయంతి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కొండాయపాలెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో గురువారం ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

విద్యుత్ భవన్ లోపూలే జయంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా నెల్లూరు విద్యుత్ భవన్‌లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి బాల చంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య, అనిల్, బిసి అసోసియేషన్ ప్రసాద్,పెర్సనల్ ఆఫీసర్ శేఖర్ బాబు అధికారులు, సిబ్బంది ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారంలో ప్రముఖులు

విశాలాంధ్ర - రాపూరు : దక్కిలి మండల టిడిపి ప్రముఖులు మాజీ జడ్ పి టిసి రామచంద్రయ్య, చిలకాభాస్కర్ రెడ్డి, డి వడ్డి పల్లి స్థానికులు చింత మాను పెంచ లయ్య (బొడురెడ్డి) అధ్వార్యాన తెలుగుదేశం పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం డి వడ్డి పల్లి గ్రామంలో ఎస్టి, ఎస్సీ కాలనిలో ఇంటింటికి తిరుగుతు తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలని వెంకటగిరి నియోజకవర్గ ఎంఎల్ఏగా తెలుగుదేశం పార్టీ కురు గొండ్ల లక్ష్మీ ప్రియ సైకిల్ గుర్తు పై, తిరుపతి పార్ల మెంట్ కు బిజెపి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపెంచుకోవాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు ఎలికింటి చెంచు రామయ్య, పాపాయి గారి చిన్ని, పాపయ్య, చింతమాను వెంకటేశ్వర్లు ఎలికింటి బంగారయ్య, చింతమాను చిన్ని,చింతమాను చిన్నబాబు, చింతమాను వేంకటపతి, మొకళ్ళ గురువయ్య, చెల్లాచెంచు లు,దేవళ్ళ శంకరయ్య, మండల తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని ఈద్గా తోపాటు పలు మసీదులలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లా డుతూ త్యాగానికి సహనానికి సోదర ప్రేమకు శాంతికి ప్రతీకగా ఈ పండుగను నిర్వహిస్తున్నాంన్నారు. ఖురాన్‌లోని ప్రవచనాలను చదివి వినిపించారు. రంజాన్ పండుగ గొప్పతనాన్ని వివరించారు. ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈద్గాలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-రాపూరు : రంజాన్ సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు రాపూరు పెద్ద మసీదు నుండి ముస్లిం పెద్ద సంఖ్యలో బయలుదేరి ప్రార్థనలు చెస్తూ ఈద్గా కు చేరుకొని ప్రార్థనల అనంతరం రంజాన్ పండుగ ప్రత్యేకతను, గొప్పతనాన్ని ఇమామ్ వివరించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ, రాపూరు మండల ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈద్గా కమిటి చెర్మన్ పఠాన్ బాబు (కోకిల) కమిటీ సభ్యులతో ప్రార్థనలో పాల్గొన్న వారికి సౌకర్యాలు కల్పించారు.

బారా షహీద్ దర్గాలో వైసిపి నాయకుల ప్రార్థనలు

విశాలాంధ బ్యూరో-నెల్లూరు : రంజాన్ పర్వదినం సందర్భంగా నెల్లూరు రూరల్ దర్గామిట్టలో బారా షహీద్ దర్గాలో నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు,నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, సిటి అభ్యర్థి ఎండి కలీల్ అహ్మద్, కావాలి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,సిటి అధ్యక్షుడు పెంచల్రెడ్డి, అనం విజయ కుమార్రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈసందర్భంగా వారుముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, పలువురు జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు వైసిపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రాజన్నకు అండగా ఉంటాం: ఆర్యవైశ్యులు

విశాలాంధ్ర-ఉదయగిరి వింజమూరులోని ఆర్యవైశ్యుల గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య నాయకులు మాజీ సర్పంచ్ కొండా వెంకటేశ్వర్లు నివాసంలో జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అన్ని వర్గాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని అభ్యర్థించారు అనంతరం మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఆర్యవైశ్య నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య నాయకులు ఆర్య వైశ్యులు తదితరులు పాల్గొన్నారు

ఆకలి విలువ తెలియచెప్పడమే రంజాన్ ఉద్దేశం

విశాలాంధ్ర-బిట్రగుంట: సమాజంలో పూటగడవని పేదవాడి ఆకలి విలువ ప్రతిముస్లింకి తెలియజెప్పి సాటిమనిషికి సహాయం చేయడంతోపాటు ఆకలిబాధను అర్థంచేసుకునేందుకే రంజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాసదీక్షలు చేపడుతున్నట్లు ముస్లిం మత పెద్ద ఇమామ్ వహీద్ తెలిపారు.గురువారం బోగోలు మండలం విశ్వనాథరావుపేట ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి సాటి మనిషి పట్ల ప్రేమ అనురాగం సానుభూతి దానగుణం కలిగి ఉండడమే రంజాన్ ఉద్దేశమన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దర్గాలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రంజాన్ పర్వదినం సందర్భంగా కోవూరు నియోజకవర్గ ఎన్‌డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొడవలూరు మండలం దర్గా సంఘంలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ఛద్దర్‌ను అందించారు. రంజాన్ సందర్భంగా కోవూరు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, ముస్లిం మైనార్టీ సోదరులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

-ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలులో గురువారం రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిలకు పవిత్రమైన పండుగ వాతావరణం ముస్లిం కుటుంబాల్లో కనిపించింది. నేటితో ముస్లింల ఉపవాస దీక్షలు ముగించారు. ఈ సందర్భంగా హైస్కూల్ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండగ పునస్కరించుకుని ఈద్-ఉల్-ఫితర్. ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మత గురువు రంజాన్ పండుగ ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ పునస్కరించుకుని ముస్లిం సహోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది. అహ్మద్, జలీల్, సమీమ్ములా,హమీద్, కరీముల్లా, జకీర్ జనసేన హజీబ్. షఫీ, అన్వర్ కిషోర్, అఫ్రూజ్, ఉమర్ పాల్గొన్నారు.

పూలేకు నివాళి అర్పించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జ్యోతిరావ్‌పులేకు నివాళి అర్పించిన వేమిరెడ్డి దంపతులు, శ్రీధర్‌రెడ్డి, నారాయణ, అబ్దుల్ అజీజ్‌లు మాట్లాడుతూ పూలే భావి తరాలకు మార్గదర్శకులు అని అన్నారు. మహాత్మాజ్యోతి రావు పులే జయంతి సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లాపార్టీఅధ్యక్షులు అబ్దుల్ అజీజ్, అబ్దుల్ జలీల్ నివాళులు అర్పించారు.నెల్లూరులోని విపిఆర్ క్యాంప్ ఆఫీస్‌లో జ్యోతిరావ్ పులే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు ఫులే చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పూలే జీవితం భావితరాలకు మార్గదర్శకమని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సంఘ సంస్కర్త పూలే:జెసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సమాజంలో అందరికీ సమాన హక్కులు లభించాలని సమసమాజ స్థాపనకు కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతి బాపూలే అని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని గురువారం నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, జిల్లా అధికారులు, వివిధ బి.సి సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కూడా మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, సెట్నల్ మేనేజర్ బిశ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ అధికారులు,సిబ్బంది పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు

హాల్ టికెట్లు విడుదల

పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్

విశాలాంధ్ర-కొండాపురం : వచ్చే విద్యా సంవత్సరం 2024-25కు గానూ రాష్ట్రంలో ఉన్న 164 ఏపీ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)ల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఏప్రిల్ 21 న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు అన్ని మండలాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లు https://cse.ap.gov.in/ లేదా https://apms.apcfss.in/ Student Login.do వెబ్ సైట్ల నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు/ ఇంగ్లీషు మాధ్యమాల్లో రాయవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు.

మాకు నమ్మకం లేదు సారు

అరాచకాలు, దోపిడీలకు అడ్డు లేకుండా పోతుంది

- బీద మస్తాన్ రావు, విష్ణువర్ధన్ రెడ్డిలకు అనుచరుల మొర - ఏ మొహం పెట్టుకొని ఓట్లడుగుతారంటున్న ప్రజలు

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై "మాకు నమ్మకం లేదు సారు.." అని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారంట.. ఎమ్మెల్యే తన విశ్వరూపం ఎన్నికల తరువాత చూపుతాడని అనుచరులు వారి అధినేతలను హేచ్చరిస్తున్నారంట. మరోసారి ఎమ్మెల్యేగా గెలవడానికి సహకారం అందిస్తే అరాచకాలకు, దోపిడీలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, మన పైనే తిరిగి దాడి చేసే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. గ్రావెల్, ఇసుక, భూకబ్జాల అవినీతి మొత్తం మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి కి అంటగట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు డ్రామాలు ఆడి, ఎన్నికల ముందు మరలా పార్టీలోకి తీసుకోవడం వంటి ఎమ్మెల్యే జిమ్మిక్కులను చూసి బీద, విష్ణు అనుచరులు ఆవేదన చెందుతున్నారు. మరో పక్క ప్రజలు సైతం వైసీపీ ని ఛీత్కరించుకుంటున్నారు. 2014లో వైసీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై టీడీపీ తరపున పోటీ చేసిన బీద మస్తాన్ రావు, 2019 లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై టీడీపీ తరపున పోటీ చేసిన కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇప్పుడు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పక్కన చేరి వైసీపీకి ఓట్లేయమని అడగడం ప్రజలు జీర్ణించుకోలేకున్నారు. దీనికి కారణం 2009 లో ప్రస్తుత ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజారాజ్యం తరపున పోటీ చేయగా, విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున, బీద మస్తాన్ రావు టీడీపీ తరపున పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసిన బీద మస్తాన్ రావు గెలుపొందారు. ఆ ఎన్నికల్లో బద్ద శత్రువులుగా ఆ ముగ్గురు అస్త్రాలను సంధించుకొని, నాయకులు, కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టి, గొడవలు రగిల్చి అనేక కేసుల్లో ఇరుక్కునేలా చేశారనేది నియోజకవర్గ ప్రజల భావన. నేడు ముగ్గురూ కలసి ఒకే పార్టీలో చేరి ఒక అవినీతి పరుడికి, దోపిడీదారుడికి కొమ్ముకాస్తున్నారని, కావలి అభివృద్ధికి ఆటంకం కలిగించబోతున్నారనేది ప్రజల వాదన.మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి అంతా తానై కావలి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రతి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను స్థాపించి, ఎమ్మెల్యే సీట్ కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ఆయనను వెన్ను పోటు పొడుస్తూ సీట్ ను తాను లాక్కొని, అంతకాలం కష్టపడ్డ, పార్టీకి జీవం పోసిన విష్ణును పక్కన బెట్టడం, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విష్ణు పైన దాడి చేయబోవడం అనేవి విష్ణు అనుచరులు జీర్ణించుకోలేకున్నారు. దోపిడీ దారులు, అక్రమార్కుల పక్కనచేరి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రజలు ప్రశ్నించడంతో నాయకులు ఖంగుతింటున్నారు. ఈ సారి రాష్టంలో కూటమి అధికారంలోకి రానున్న నేపథ్యంలో పొరపాటున మరోసారి ప్రతాప్ రెడ్డిని గెలిపిస్తే పాత కథే అవుతుందనేది ప్రజల వాదన. మరోసారి మోసపోవడానికి మేము అమాయకులం కాదు, బెంగుళూరు కు పంపడానికి సిద్ధమైన కావలి ఓటర్లమని ప్రజలు అంటున్నారు.

కంటైనర్ టెర్మినల్‌ను ప్రారంభిస్తాం

విశాలాంధ్ర- ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి టోల్‌గేట్ కారణంగా చెన్నైకి తరలిపోయిన కంటైనర్ టెర్మినల్ ను రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు శృతి రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బ్రహ్మదేవుని పంచాయతీ ఈదుల వారి పాలెం లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ తన మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కూడా వారికి తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం పోర్టులో పెట్టిన టోల్గేట్ కారణంగా కంటైనర్ వ్యాపారం చెన్నైకి తరలిపోయింది అన్నారు. తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల్లోని వారే అధిక శాతం మంది ఉపాధి కోల్పోయారని ఆమె తెలిపారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి కొనసాగిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రమేష్, ఆలూరు విష్ణువర్ధన్ రావు, మహేష్ నాయుడు, భాస్కర్ రెడ్డి, అలిముత్తు, దీనయ్య, రవీంద్ర, పల్లాల కృష్ణయ్య, వల్లూరు మోహన్రావు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరునికి ఉత్సవ ట్యాలీ వితరణ

ట్రాలీకి పూజలు చేస్తున్న అర్చకులు ఫణీంద్ర శర్మ

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు సంగమేశ్వర ఉత్సవాల్లో భాగంగా మనుబోలులోని శివాలయానికి గురువారం బొరెడ్డి రవణమ్మ జ్ఞాపకార్థం ఆమె మనవళ్లు ఉత్సవ ట్యాలీని బొమ్మిరెడ్డి పార్టేశ్వర రెడ్డి, చైతన్య రెడ్డి వితరణగా అందజేశారు. గురువారం స్థానిక బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఫణింద్ర శర్మ ట్రాలీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ట్రాలీ విలువ లక్ష 80 వేల రూపాయలు వెచ్చించి ప్రత్యేకంగా తయారు చేసి అంద జేశారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలో కాకర్ల

విశాలాంధ్ర-ఉదయగిరి: పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ముస్లిం సోదరులు ఈద్గా దగ్గర చేసే ప్రత్యేక ప్రార్థనల్లో గురువారం నియోజకవర్గం తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మత పెద్ద అయిన మౌలా సాబ్ పఠించిన దివ్య ఖురాన్ సూత్రాలను ఆలకించారు. రంజాన్ పండుగ అంటే దానాలు పండుగ అని అర్థం కఠిన ఉపవాసాలు ఉంటూ పూర్తిగా అల్లా మార్గంలో పయనిస్తూ మానవాళికి శాంతి సందేశాన్ని అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పండుగ ప్రార్థనలో పాల్గొనటం పవిత్ర దువా ను పొందటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులందరికీ తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ సజీల్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటేయండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో తన తండ్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్, కట్ట కింద కాలనీలు, పాత దళితవాడ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గడపగడపకు వెళ్లి ప్రతి ఓటర్లను కలుసుకుని వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకుంటున్నానని, ప్రతి ఒక్కరు తమ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అంది తాము లబ్ధి పొందామని చెబుతున్నారని ఆమె తెలిపారు. తిరిగి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యేందుకు సర్వేపల్లి అభ్యర్థిగా తన తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషా, చీకిరి సీనమ్మ, సర్పంచులు బూదూరులక్ష్మి, అన్నబత్తిన కృష్ణవేణి, మస్తానమ్మ, నాయకులు కాకుటూ రు లక్ష్మణ్ రెడ్డి, గండవరం సూరి, తదితరులు పాల్గొన్నారు.